# అబ్జర్వేషన్

అడిగోపుల వెంకటరత్నం

క్లాసు లేకున్నా క్వార్టరు నుండి రెండు ఫర్లాంగుల దూరంలో వున్న యూనివర్శిటీకి తన కార్లో ప్రతి రోజు ఉదయం పది గంటలకు చేరుకుంటాడు ప్రొఫెసర్ సిద్ధార్థ. ఈ రోజుకూడా యథాప్రకారం తయారై, గారేజీలో కెళ్ళి కారు స్టార్టుచెయ్యబోతే... స్టార్టు కాలేదు సీట్లోంచి దిగకుండానే రెండు మూడుసార్లు ట్రై చేశాడు. లాభం లేకపోయింది. దిగి యింజను చూశాడు. లోపమెక్కడో తెలియలేదు. ఆలోచిస్తూ నిలబడ్డాడు.

గేరెజి తలుపులు తెరిచి, వాకిట్లో నిలబడి యిదంతా గమనిస్తున్న ప్రొఫెసర్ భార్య సుమిత్ర కూడా వచ్చి ప్రయత్నం చేసింది కాని కారు స్టార్టు కాలేదు.

సిద్ధార్థ టైం చూసుకొని "పదింబావైంది, నాకు ఫస్టవరుంది నడచివెళ్తాను. మెకానిక్కు ఫోన్చేసి సాయంత్రంలోగా రిపేరుచేయించు" అని సుమిత్రకు చెప్పి నడిచి వెళ్ళసాగేడు. సుమిత్ర గారేజి తలుపులు మూసి వచ్చి యింటి వరండాలో కూర్చుంది.

క్వార్టరును, దానికి ఎడం వైపున తగిలించి వున్న నేమ్‌బోర్డును ఒక యువకుడు మార్చి మార్చిచూసి లోనికొచ్చి "సైకాలజీ ప్రొఫెసర్ సిద్ధార్థగారిల్లు యిదేనాండీ" అడిగాడు సుమిత్రను.

"అవునండీ! యిప్పుడే యూనివర్శిటీ కెళ్ళారు."

"వారితో పనుండి వచ్చానండి."

"మీరు అత్యవసరంగా మాట్లాడాలనుకొంటే పదకొండు గంటలకు యూనివర్శిటీ కెళ్ళండి. సారీ .... యీ రోజు గురువారం కదూ! సెకండవరు కూడ వుంది. పన్నెండు గంటల కెళ్ళండి. స్టాపురూంలో మాట్లాడొచ్చు. లేదా సాయంత్రం ఆరు గంటలకిక్కడకు వస్తే తాపీగా మాట్లాడుకోవచ్చు" అంది.

"అలాగే సాయంత్రం వస్తానండి సావకాశంగా మాట్లాడాలి" అని వెళ్ళిపోయాడు.

* * *

సాయంత్రం ఆరుంబావైంది. క్వార్టరు ముందున్న గార్డెన్లో సిద్ధార్థ ఫోలింగ్ ఛైర్లో పడుకొని పైప్‌తాగుతూ, సుమిత్ర ప్రక్కనే కూర్చొని ఏదో చెబుతూంటే వూ కొడుతున్నాడు ముఖంలోని ముడతలు, బట్టతల వల్ల యాభై రెండేళ్ళ సిద్ధార్థ అరవైకి మించిన వాడులా కనపడ్తాడు.

ఒక యువకుడు గేటు తెరుచుకొని లోనికొచ్చి నమస్కరించాడు. "ఉదయం వచ్చారని చెప్పానే వీరే!" అంది సుమిత్ర సిద్ధార్థతో. ప్రొఫెసర్ "కూర్చోండి" అన్నాడు తనకెదురున్న కుర్చీ చూపిస్తూ. యువకుడు కూర్చున్నాడు. సుమిత్ర లోనికెళ్ళి రెండు షర్బతులు తెచ్చి యిద్దరికిచ్చింది. యువకుడు మొహమాట పడ్తూ వద్దన్నాడు.

"యూనివర్శిటీ నుండి వచ్చాక యిప్పటికి రెండుసార్లు తాగాను మూడోసారి అడగదామా వద్దాను కొంటూంటే మీ రాకవల్ల అడక్కుండానే నాక్కూడా లభించింది. ఎండాకాలం చల్లని పానీయం యిస్తుంటే, వద్దన కూడదండి" అన్నాడు సిద్ధార్థ నవ్వుతూ. ఆయనలా చనువుగా మాట్లాడ

గానే అంతవరకున్న బిడియం పోయి యువకుడు నవ్వుతూ తీసుకొన్నాడు. వాళ్ళు తాగాక సుమిత్ర లోనికెళ్ళింది.

"నా పేరు కళ్యాణరావు. యిక్కడే హైస్కూల్లో టీచరుగా చేస్తున్నాను. మీ సహాయం కోరి వచ్చాను...."

"చెప్పండి!"

"నా భార్య వారం రోజుల క్రిందట ఆత్మహత్య చేసుకోబోయింది."

"అయ్యో! ఆమెకేమీ ప్రమాదం జరగలేదు కదా?"

"లేదండీ, సమయానికి దగ్గరున్న నేను రక్షించగలిగాను."

"ఆత్మహత్యకు కారణం?"

"అదేనండి అర్థం కాందే. యిదివరకూ కూడ రెండుసార్లు ఆత్మహత్య చేసుకోబోతే ఒకసారి మా యింటి ప్రక్కవాళ్ళు యింకోసారి మొన్నటి లాగానే నేను తప్పించాను. యిప్పటికి జరిగిన యీ మూడు సార్లలో.... రెండుసార్లు బావిలో దూకబోయింది. ఒకసారి వురేసుకోడానికి ప్రయత్నం చేసింది."

"మనస్సు సరిగా వుంటుందా?"

ఇక్కడే గవర్నమెంటాస్పటల్లో నాకు తెలిసిన ఒక పెద్ద డాక్టరుకి చూపించాను. ఆయన పరీక్ష చేసి అర్థంకాక అదే హాస్పటల్లో వున్న మరో యిద్దరికి చూపించాడు. వాళ్ళకూ కూడ తెలియకపోవడంతో ప్రముఖ డాక్టరు చక్రపాణి దగ్గరకు పంపారు. వారికీ అర్థంకానందువల్ల మీ దగ్గర కెళ్ళమన్నారు, కాని అందరూ కూడ మనస్సు మాత్రం సరిగానే వుందని గట్టిగా చెప్పారు. నాకు తెలిసినంతవరకు సరిగా వుందని గట్టిగా చెప్పగలను. చుట్టుప్రక్కల కొంతమంది గాలి సంబంధ మంటున్నారు."

"యిప్పుడిక్కడ మీ కుటుంబంలో ఎంత మంది వున్నారు? ఏమైనా తగవులు పడుతుంటారా?"

"మే మిద్దర మేనండి. నిజానికి చెప్పాలంటే మా అంత అన్యోన్యంగా ఎవరూ వుండరు. నేను హైద్రాబాదులో చదివాను. పాసైన వెంటనే విజయనగరంలో ఉద్యోగం వచ్చింది. ఒక ఫామిలీయింటి ప్రక్కగదిలో అద్దెకు చేరాను. వాళ్ళకు యీ అమ్మాయొక్కటే స్కూలు పైనలు వరకు చదివి మానేసింది. మేమిద్దరం ప్రేమించుకొన్నాం. యిరువైపుల పెద్దల యిష్టంతో పెళ్ళి జరిగింది. పోనీ ఆ అమ్మాయి యిదివరకెవరినైనా ప్రేమించిందాంటే అదీలేదు."... ఏదో చెప్పబోయి ఆపేశాడు.

"చెప్పండి!"

"ఆత్మహత్య నుండామెను రక్షించాక, ఎందుకిలా చేస్తున్నావనడిగితే" నాకే తెలియదు. నేనిలా అఘాయిత్యం చేసుకోబోయానని చెప్తుంటే నాకు వింటానికే భయంగా వుంది. ఎంతగానో ప్రేమించే దేవుడులాంటి మీరున్నారు నాకు దేంట్లోను కొరతలేదు. నూటికో కోటికో వొకరికి లభించే అన్ని సుఖాలు నాకున్నాయి. మరినేనిలా ఎందుకౌతున్నానో తెలియడం లేదంటూంది."

"యింటరెస్టింగ్ కేస్" పొగ పదుల్తూ అన్నాడు సిద్ధార్థ.

"ఏ క్షణంలో అఘాయిత్యం చేసుకుంటుందోని భయపడి పోతున్నాను. ప్రతి క్షణం ఆమెను గమనిస్తూ వుండాల్సిన అవసరం యేర్పడింది.

"మీకు వివాహమై ఎంత కాలమైంది?"

"రెండు సంవత్సరాలైంది. విజయనగరం నుండి యీ టౌనుకొచ్చి సంవత్సరమైంది."

"విజయనగరంలో యిలాంటి అఘాయిత్యానికి పాల్పడిందా?"

"లేదండీ! యిక్కడికొచ్చాకే!!"

"మీ కింకెవరైనా స్త్రీలతో సంబంధం వుందా? నేనిలా అడుగుతున్నానంటే

మీరున్నమున్నట్లు చెప్పకపోతే కేసు అర్థం కాదు."

"లేదండీ ఈమెనే ప్రేమించాను ... జీవితాంతం ప్రేమిస్తాను"

ఇద్దరి మధ్య ఐదు నిమిషాలు మౌనం వ్యాపించింది.

"దీన్ని స్టడీ చెయ్యడం కొంత శ్రమతో కూడిన పని." అన్నాడు సిద్ధార్థ.

"మీ ఫీజు యిచ్చుకొంటాను. ఎలాగైనా మీరు తప్పక సహాయం చెయ్యండి. లేకపోతే నూరేళ్ళు పచ్చగా వుండాల్సిన నా జీవితం ఏ క్షణంలో దురదృష్టవంతు పాలౌతుందో తెలియకుండి"

"ఐతే ఒక పని చేద్దాం. మీ ఆవిడను గూర్చి చాలా స్టడీ చెయ్యాలి. అందుకు నా భార్య సహకారం కూడ కావాలి. నేనొక్కడనే దీన్ని సాల్వ్ చెయ్యలేను. అందువల్ల ఎల్లుండి పబ్లిక్ హాలిడే; మర్నాడు ఆదివారం ....రెండ్రోజులు కలిసొస్తాయి. కాబట్టి శనివారం ఉదయం ఎనిమిది... ఎనిమిదిన్నర మధ్య టాక్సీలో మేమిద్దరం మీ యింటికి వస్తాము. మీరిప్పుడు యింటికెళ్ళాక మీ ఆవిడతో యిలా చెప్పండి... హైద్రాబాదులో చదువుకొనే టప్పుడు నా స్నేహితుని ద్వారా పరిచయమైన వతని తలిదండ్రులు ఏదో పని మీద శ్రీకాకుళం వెళ్తూ దార్లో వున్న మనింటికి వచ్చి రెండ్రోజులు వుంటారు. వాళ్ళక్కడ నన్ను చాలా ఆప్యాయంగా చూసేవాళ్ళు. మనం కూడ వాళ్ళను గౌరవంగా చూస్తూ క్లోజుగా తిరగాలి వాళ్ళు అద్దకం వ్యాపారం చేస్తున్నారు లక్షలు గడించారు....గడిస్తున్నారు యిప్పుడు సుల్తాన్ బజార్లో వుంటున్నారని చెప్పండి. స్నేహితుని పేరు మాత్రం యింతవరకు మీ రామె దగ్గర చెప్పనిదేవుండాలి. అతను ఢిల్లీలో ఉద్యోగం చేస్తున్నాడని చెప్పండి. యింకో విషయం మీ అలమార్లు, సూట్ కేసులు తదితరవాటి తాళాలన్నీ తీసివుంచాలి. అంటే ప్రతి వస్తువు మాకందేటట్లుండా లన్నమాట

ప్రక్క వూళ్ళో అర్జంటు పనుంది సోమవారం మధ్యాహ్నానికి వస్తానని చెప్పి ఆదివారం ఉదయాన్నే మీరొక్కరే వెళ్ళిపోండి. మేము ఆ రోజంతా వుండి సోమవారం ఉదయం శ్రీకాకుళం వెళ్తున్నామని మీ శ్రీమతికి చెప్పి మా క్వార్టరుకి చేరుకొంటాము. మంగళవారం సాయంత్రం మీరిక్కడకు వస్తే అసలు విషయ మేమిటో నా కవగతమైతే చెప్తాను. మా విషయం మాత్రం మీ ఆవిడకు తెలియకూడదు. అది చాలా ముఖ్యం."

కళ్యాణరావు సంతోషంగా "అలాగే నండీ" అన్నాడు.

"నాకు డైట్ విషయంలో కొన్ని పట్టింపులున్నాయి" అని తను రోజువారి తీసుకునేవి చెప్పాడు.

"అమ్మగారికి ?"

"అలాంటివేమీ లేవు."

"వస్తానండీ ! శనివారం మీ కోసం ఎదురు చూస్తుంటాము" నమస్కరించి వెళ్ళిపోయాడు.

"మిస్టర్ ! యింతకీ మీ యింటి అడ్రసు యివ్వలేదే" సిద్ధార్థ నవ్వాడు

"సారీ సార్ !" కళ్యాణరావు పెద్దగా నవ్వి అడ్రసు వ్రాసిచ్చాడు.

*

సిద్ధార్థ, సుమిత్ర ఉదయం ఎనిమిదింబావుకు కళ్యాణరావు యింటిముందు టాక్సీ దిగగానే వరండాలో కూర్చునివున్న కళ్యాణరావు అతని భార్య ఆత్రంగా ఎదురెళ్ళారు.

"అంకుల్ ప్రయాణం సుఖంగా జరిగిందా ? ఆంటీ ! నా లైఫ్ పార్ట్‌నర్....పేరు ప్రమీల. ఏంటి అలా చూస్తున్నావు ? అంకుల్‌కు, ఆంటీకి నమస్కారం చెయ్యి." అన్నాడు కళ్యాణరావు. ప్రమీల నమస్కారంచేసింది.

"అలా కాదు, కాళ్ళకు" — కళ్యాణరావు.

ఆమెవంగి యిద్దరికీ నమస్కారం చెయ్య

పోయింది. సుమిత్ర ప్రమీల భుజంమీద చెయ్యేసి అప్యాయంగా నిమిరింది.

"ఏమిటోయ్, వసిష్ఠుని కాలంనాటి పద్ధతులు ప్రవేశపెడుతున్నావు. అలా చెయ్యకమ్మా!" — సిద్ధార్థ.

"పెద్దవాళ్ళు.... ఫరవాలేదులే అంకుల్!" — కళ్యాణరావు.

"నువు పంపిన వెడ్డింగ్ కార్డులో పేరు చూశాక అమ్మాయిలా వుంటుందని వూహించాను ఇప్పుడు చూశాక నా వూహ నిజమైంది. ప్రమీల లక్ష్మీదేవిలా వుంది." అంది సుమిత్ర.

"మిమ్మల్ని గురించి మా వారి ద్వారా విన్నాక ఎప్పుడు చూస్తానా అని ఎదురు చూస్తున్నాను. ఈరోజు నిజంగా మాకెంతో సుదినం" అంది సంతోషంగా ప్రమీల.

"మీ అంకుల్ ఎప్పుడూ నిన్ను గురించే చెప్తూంటారు బాబూ!" అంది సుమిత్ర.

"అమ్మా ప్రమీలా! కళ్యాణ్ ఎప్పుడైనా మమ్మల్ని గురించి అంటుంటాడా?" సిద్ధార్థ

"లేదండీ! మొన్న సాయంత్రం వరకు తెలియదు."

"అంతే యీ కాలపు కుర్రాళ్ళు! ఎంతో అనురాగంగా చూసిన మమ్మల్నే మరచిపొయ్యాడు పెళ్ళి చేసుకొన్న నిన్ను మర్చిపోయినా ఆశ్చర్యపడాల్సిన విషయం కాదు" అన్నాడు నవ్వుతూ.

ఆ మాటలకు అందరూ నవ్వుతూ యింట్లో కెళ్ళారు.

* * *

మంగళవారం సాయంత్రం కళ్యాణరావు ప్రొఫెసర్ యింటికొచ్చాడు గార్డెన్లో తిరుగుతున్న సిద్ధార్థ యితన్ని చూడగానే ఆహ్వానించాడు.

"ఆదివారం ఉదయం ఏవూరెళ్ళారు?" సిద్ధార్థ అడిగాడు.

"ఎక్కడికీ వెళ్ళలేదండీ, టౌన్లోనే లాడ్జింగ్‌లో కాలంగడిపాను" కళ్యాణరావు చెప్పాడు.

ఆ రెండు రోజుల స్టడీలో ప్రమీల కేసు చాలా సింపుల్‌అనిపించింది."

ఎలాంటి భయంకర వార్త వినాల్సి వస్తుందోనని ఎదురుచూస్తున్న తనికి యీ మాటలు కొంచెం ధైర్యమిచ్చాయి.

"మీరను కొన్నట్లు గాలిమూళి సంబంధమేంకాదు మా అబ్జర్వేషన్‌లో తెలిందేమంటే ..."

"చెప్పండి! ఉత్సాహంగా అడిగాడు.

"ప్రమీల యీసంవత్సరం జనవరి ఆరు, మార్చి నాలుగు, ఏప్రిల్ ఐదు తారీఖుల్లో ఆత్మహత్యకు పూనుకుంది. ఆమె మెన్సెస్ టైం ప్రతినెల మొదటివారం. అంటే మెన్సెస్ టైంలోనే యీ మూడుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నం చేసిందన్నమాట .... యిక ఎందుకిలా చేసిందనే ప్రశ్న. మీరు అందంగా వుంటారు, ఒకరకంగా చెప్పాలంటే సినిమా నటుడందం వుంది మీలో. ప్రమీల అందగత్తె కాదు. కాని ఒకసారి తను అందగత్తె ననుకొంటుంది ....మరుక్షణంలో తన కందం లేదనుకొంటుంది

మీరు ప్రమీలను హృదయ పూర్వకంగా ప్రేమిస్తున్నారు. అందులో సందేహంలేదు. మీకంటే పది రెట్లెక్కువ. ప్రమీల మిమ్మల్నే ప్రేమిస్తూంది.... ఆరాధిస్తూంది. అక్కడే ప్రారంభమైంది యీ స్ట్రగుల్.

మీ ఉద్యోగరీత్యా మీకు చాలా మంది అమ్మాయిలతో పరిచయం వుంది. చాలవరకు అందగత్తెలే, వాళ్ళు తెలిసినవారు కానివ్వండి.... స్కూలు వాళ్ళు కానివ్వండి .... ట్యూషన్ చెప్పించుకొనేవాళ్ళు కానివ్వండి... వాళ్ళు మీతో చనువుగా మాట్లాడటం .... తిరగడం. మీరు కూడ వాళ్ళతో అలాగే వుండడం జరుగుతూంది. మీ కెలాంటి

దురభ్యాసాల్లేవు

కాని మీరలా క్లోజుగా వుండడం వల్ల ఏమైనా అక్రమ సంబంధం వుందేమో; ఏనాడైనా తనకన్యాయం జరుగుతుందేమోని ప్రమీల భయం. మీరలాటింవారు కాదని వొకప్రక్క నమ్మకం. మరుక్షణంలో వాళ్ళ వల్లో పడిపోయాడేమో.... పోతాడేమోని అనుమానం మీరు వదిలేస్తే తన జీవితం ఏమౌతుందోనని మానసిక సంఘర్షణ. యీ విషయం మిమ్మల్ని అడగాలని. అడిగితే మీరే మనుకొంటారేమోని. ఎలాగు అనుమనం యేర్పడింది కదాని యింకా బరి తెగించి తిరుగుతారేమోని అసలింత వరకు మీకులేని ఆలోచన తనే ఏర్పరచి దారి చూపినట్లౌతుందేమోని. తను అనుభవించాల్సిన ఆనందం వేరే వాళ్ళనుభవిస్తున్నారేమోని. యిలా చిన్న వయస్సులోనే యింత సంక్షోభంవల్ల మానసికంగాను, సెక్స్‌లోను తృప్తిలేకుండా పోయింది. యివన్నీ మిగతా రోజుల్లో జయించగల్గింది గాని మెన్సెస్ టైములో లాభం లేకపోయింది. ఆ టైములో సహజంగా వుండే విసుగు .... చిరాకు .... బాధ .... అసహ్యం .... సెక్స్ తృష్ణకు పై సంఘర్షణతో ఆ క్షణాల్లో విరాగినై ఆత్మహత్యకు పూనుకొంటూంది. ఆ క్షణాలు ఆమెను మ్రింగేస్తాయి ఆమెకేమీ తెలియదు అది గడిచాక మళ్ళీ మామూలు. అలాజరిగుంటే నేనేమైపోదునోనని బాధ. యింకెప్పుడూ అలా చెయ్యకూడదని నిర్ణయం.

ఇలాంటి సంఘటన చాల తక్కువమంది స్త్రీలకు కలుగుతుంది. బహు తక్కువ. దురదృష్టవశాత్తు ప్రమీల వాళ్ళలో వొకతే.

ఇక మీరు చెయ్యాల్సిన విరుగుడు ఏమిటంటే, యిదివరలా అమ్మాయిలతో క్లోజుగా మాట్లాడొద్దు, తిరగొద్దు....ప్రవేట్లు చెప్పొద్దు మీరు, ప్రమీల వెళ్తున్నప్పుడు ఎదురుపడ్డ అందమైన స్త్రీని విమర్శించండి. ప్రమీల ముందు ఆమె అందుకు పనికిరానిదాన్ని చెయ్యండి. ప్రతి క్షణం ప్రమీలను తృప్తి పరచడానికే మీరున్నట్లు మెలగండి; మెన్సెస్ టైములో యింట్లోనే వుండకుండా బజార్లు ..సినిమాలు...పార్కులు తిరగండి. ఆ మూడు రోజులు కాగానే కుటుంబ జీవితం సాగించండి మీలో వచ్చే మార్పు ఎలా వుండాలంటే ఎవరో చెప్తే నేర్చుకొన్నట్లుండకూడదు. అలా చేస్తే ఆమె యింకెప్పుడూ ఆత్మహత్యకు పాల్పడదు. మీ జీవితం సుఖవంతమవుతుంది."

"చాలసంతోషం, మీరు చెప్పినవి తూ.చ. తప్పకుండా పాటిస్తానండీ."

"మూడు నాల్గు నెలలయ్యాక కనిపించి చెప్పండి."

"రేపు సాయంత్రంవచ్చి మీ ఫీజు యిచ్చుకొంటాను."

"వద్దు ఆ రెండు రోజుల్లో మీరిచ్చిన ఆతిథ్యం మమ్మల్నెంతో ముగ్ధుల్ని చేసింది. అది చాలు. వేరే ఫీజక్కరలేదు"

"అమ్మగారు కన్పించలేదండీ!" లోనికి చూస్తూ అన్నాడు.

"మనుమరాలు పుట్టిందని తెలిసి యీ వుదయం కాకినాడ వెళ్ళింది."

కళ్యాణరావు సెలవు తీసుకొని వెళ్ళాడు.

* * *

నాలుగు నెలలు గడిచాయి.

సిద్ధార్థ, సుమిత్ర యింట్లో వస్తువులు సర్దుతున్నారు. కల్యాణరావు వచ్చి నమస్కరించాడు.

"హల్లో! చాలరోజులకు కనిపించారు. ఎలావుంది ప్రమీల?" సిద్ధార్థ అడిగాడు. కుతూహలంగా.

"మీరు చెప్పినవన్నీ పాటిస్తున్నానండీ! ప్రమీలలో చాల మార్పు వచ్చింది. అప్పట్నుంచి ఆత్మహత్యకు పూనుకోలేదు."

"చాల సంతోషం బాబూ!" అంది




# ఇంటిగలవాళ్ళ బాధలు

— కుమారి ఎ. విజయలక్ష్మి

ఈ రోజుల్లో స్వంత యిల్లు వుండడం చాలా అదృష్టమంటారు. లేదంటే అద్దెలు హెయ్యడం మామూలా పని. కానీ నా అభిప్రాయంలో సొంత యిల్లు వుండి అందులో కొంత భాగం అద్దెకు యివ్వడం అంత బుద్ధి తక్కువ పని మరొకటి లేదు. అద్దెకు యిచ్చుకోవడం అంటే కొరివితో తల గోక్కోవడమే. ప్రతిదానికీ యింటి వారికి అద్దెకున్న వారికీ పోట్లాటలు మొదలవుతాయి. కొంచెం ఏ విషయము అయినా యింటివాళ్ళు కచ్చితంగ చెప్తే "అదిగో....

"ఇంటి వాళ్ళు గయ్యాళి గంపలు, వూరికే పోట్లాడతారు" అంటారు. ఒక మహాతల్లి పుస్తకం ఏదో తీసుకుని చదువుకుంది. తరువాత తిరిగి యిచ్చే టప్పుడు కొన్ని కాగితాలు గల్లంతు అయ్యాయి. "చింపేశారేమిటండీ. మేమింకా చదవలేదు. పోనీ కాగితాలే యివ్వండి" అని అడిగినందుకు ఆవిడ నానా మాటలూ అని, మీరే చింపుకుని యిచ్చారు. మేమెందుకు చింపుతాము అని, మళ్ళీ కాసేపాగి చిరిగిపోయిన కాగితాలు పిల్లాడిచేత పంపించింది. మరి వాళ్ళు చింపకపోతే ఎక్కడివి వాళ్ళకా కాగితాలు? పిల్లాడు చింపాడు. ఏమీ అనుకోకండి అని మొదటే యిచ్చేస్తే ఎంత బావుండేది పోనీలే ఏదో అయిపోయింది అని వూరుకుంటే, వెళ్ళి అందరితోటీ "యింటి వాళ్ళు మంచి వాళ్ళుకాదు. పిల్లలుంటే గిట్టదు. మాపిల్లలు అసలు వాళ్ళ వేపే వెళ్ళరు అలాంటిది వాళ్ళు వెళ్ళి వాళ్ళింట్లో పుస్తకం చింపారుట. మాపిల్లలని నానామాటలూ అన్నారు." అని అడిగిన వారికీ అడగని వారికీ చెప్పి వచ్చిందావిడ. అసలు అలాంటి వాళ్ళకి పుస్తకం యిచ్చిన నేరం యింటి వాళ్ళదన్న మాట.

పసి పిల్లలకి ఏమీ తెలియదు. సరే కాని పెద్ద వాళ్ళకి తెలుసుగా తప్పు ఒప్పులు. ఇంటివాళ్ళు మొక్కలు వేసుకుంటే వాటిని పీకి వేళ్ళు ఎలావున్నాయో చూస్తారు వాళ్ళ పిల్లలు. "మీ వాళ్ళు మొక్కలు పీకేస్తున్నా

---

సుమిత్ర.

"హాయిగా వస్తువులు సర్దుతున్నట్లున్నారు"

"ఒక సంవత్సరంపాటు విజిటింగ్ ప్రొఫెసర్ గా అమెరికా వెళ్తున్నాను. సుమిత్ర కూడ వస్తోంది. రేపే ప్రయాణం. వీలుంటే వుదయం ఎనిమిదింటికి మీరు ఏయిర్ పోర్ట్ కు రండి!.... ఐనా మీరెందుకు ప్రమీలను తీసుకొస్తారు?" అన్నాడు.

కళ్యాణరావు కూడ నవ్వుతూ "తీసుక రానులెండి! ఆ విషయంలో చాల జాగ్రత్తగా వున్నాను" అన్నాడు.